# సిఎం రేవంత్‌ను కలిసిన పట్నం మహేందర్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్‌గా నియమితులైన పట్నం మహేందర్‌రెడ్డి, సిఎం రేవంత్‌రెడ్డిలను పలువురు ప్రజాప్రతినిధులు కలిశారు. గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కాలే యాదయ్య, మనోహర్‌రెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, రోహిణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేతలు వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్ రెడ్డికొలను హనుమంత్‌రెడ్డిలు మ ర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



సిఎంతో మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ నాయకులు




# ఓటరు జాబితాలో తప్పులు సరిచేసుకోవాలి : అదనపు కలెక్టర్



**కొడంగల్,అక్టోబర్ 3ప్రభాతవార్త** ఓటరు జాబితాలో తప్పులను సరిచేసుకోవాలని జిల్లా అద నపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులను సరిచేసుకో వాలని,అలాగే కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు ప్రజలను చైతన్యం చేయాలని ఆయన సూచించారు.అలాగే మృతిచెందిన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొల గించాలని,వార్డులను మార్చుకోవాలనుకొనే వారికి ఇతర ప్రాంతాల్లో పేర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.తహశీల్దార్ విజయ్‌కుమార్,అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నీళ్లు వెళ్లేందుకు నాలాలు సరే.. మా పరిస్థితి ఏంటి..?

## వర్షం వస్తే ఇళ్లు నీళ్లలో మునగాల్సిందేనా?.. టీచర్స్ కాలనీ వాసులు ఆవేదన



కొత్తగా నిర్మిస్తున్న రహదారి నాళాలు

**షాద్‌నగర్, అక్టోంబర్ 3, (ప్రభాతవార్త) :** మొన్న హైదరాబాద్, విజయవాడలో వరదలు వస్తే అక్కడున్న జనాలను పనరావాస కేంద్రాలకు తరలించారు. వాళ్లు ఇండ్లలో దాచుకున్న డబ్బు, నగలు సర్వం కోల్పోయి రోడ్డు పడ్డారు... మీ అజాగ్రత్త కారణంగా ఇప్పుడు షాద్ నగర్‌లో మాకు కూడా అదే ముంపునకు గురి కావాలా...? అని పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులోని బ్రిలియంట్ స్కూల్ సమీపంలో గల టీచర్స్ కాలనీ వాసులు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల బ్రిలియంట్ స్కూల్ సమీపంలోని సుమారు 50 ఇండ్లలో నివాసం ఉంటున్నారు. అయితే వర్షాకాలంలో అధిక వర్షం వస్తే ఎగువన అయ్యప్ప కాలనీ, ఈశ్వర్ కాలనీ, తదితర కాలనీల నుంచి పెద్ద ఎత్తున వర్షపు నీళ్లు వచ్చి డ్రైనేజీలు ఉప్పొంగి దిగువన ఉన్న తమ ఇండ్లలోకి వచ్చి వర్షపు నీళ్లు చేరుతాయని, దీంతో వర్షపు నీటి వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడమే గాక, అంటు వ్యాధులు సైతం వ్యాపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పట్టణంలోని రోడ్ల విస్తరణలో భాగంగా రోడ్డుకి ఇరు పక్కల పెద్ద ఎత్తున నీళ్లు పోవడానికి డ్రైనేజీ నాలాలను ప్రభుత్వం నిఇర్మస్తుందని ఈ క్రమంలో తమకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కాలనీ వాసులు ఆశలు ఆవిరి అయ్యాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నాల పక్క నుంచి తమ కాలనీలోకి మళ్లీ నీళ్లు రావడానికి ఒక చిన్న కాలువ ఏర్పాటు చేశారని దీంతో మళ్లీ తమ ముంపుకు గురయ్యే అవకాశం ఉందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో డ్రైనేజీ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్‌ను ఇదేం పని అని కాలనీ వాసులు నిలదీశారు. అయితే ఈ సమస్యపై మున్సిపల్ కమీషనర్, ఎమ్మార్వో ఆర్డీఓ, కలెక్టర్ తదితర కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లభించ డం లేదని చివరికి మున్సిపల్ కమీషనర్ తమకు శాశ్వత పరిష్కారం చూపుతామని నెల రోజుల సమయం అడిగారని అంతలోనే ఈ నిర్మాణాలు ఏంటని..? ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తమ ఇండ్లలోకి నీళ్లు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నారు.

### వర్షపు నీటితో స్కూల్ పిల్లలకు సైతం ఇబ్బందులు పడుతున్నారు

**అర్జున్ కుమార్, కాలనీ వాసి**

ఎగువ నుంచి వస్తున్న వర్షపు నీటి వలన తమ ఇండ్లలోకి నీళ్లు రావడమే కాకుండా తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని కాలనీ వాసులు ప్రభుత్వ ఉద్యోగి అర్జున్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు తాము నానా ఇబ్బందులు పడుతున్నామని దోమలు ఈగల వల్ల అనేక రోగాలకు గురి అవుతున్నామని ఒక్కోసారి కెమికల్ వాటర్ సైతం ఆ నీళ్లలో కలుషితమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని అంటున్నారు. మరో వైపు ఇక్కడే స్కూల్ ఉంది వర్షాకాలం వస్తే చాలా స్కూల్ చుట్టూ నీళ్లు ఉంటున్నాయని వీటి వలన స్కూల్‌లో పిల్లలు సైతం అనారోగ్యాలకు గురి అవుతున్నారని మాకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరుతున్నాం.

### 5 ఏళ్లుగా మా బాధ చెప్పుకుంటున్నాం

**కల్పన, కాలనీ వాసి**

వర్షకాలం వచ్చిందంటే చాలా తిరగని ఆఫీసు ఉండదు... అయినా తమ సమస్యలపైన ఏ అధికారికి పట్టింపు ఉండదని, ప్రతిసారి వర్షం పడితే నాలాలు ఉప్పొంగి తమ ఇంట్లోకి మురికి నీళ్లు వస్తున్నాయని, తమ చుట్టూ పక్కల ఉన్న 50 ఇండ్ల వాసులకు ఈ పరిస్థితి నెలకొందని విజయవాడలో జరిగినట్లుగా తమ ఇండ్లలో కూడా డబ్బులు, నగలు, ఇతర వస్తువులు కొట్టుకపోతే తమకు ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.



నిలిచిపోయిన వర్షపు నీరు

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఆదిభట్ల అక్టోబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు కార్యక్రమం పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్ రెడ్డిలు హాజరైయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఏర్పాటు కార్యక్రమం ఆదిభట్ల మున్సిపాలిటీలో ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం మున్సిపాలిటీలోని 9వ వార్డులో కాలనీలో తిరుగుతూ ప్రజల నుండి వినతపత్రాలను స్వీకరించి వారికి ఫ్యామిలీ డిజిటల్ కార్డుపై అవగాహన కార్యక్రమం చేశారు. ప్రజల నుండి కూడా సహకారమందడంతో త్వరలోనే కార్యక్రమం పూర్తి కావస్తుందని మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిసి శేఖర్ గౌడ్, ప్రజలు, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జమ్మి మొక్కను నాటిన శుభప్రద్ పటేల్



ఆలయ ప్రాంగణంలో జమ్మిమొక్కను నాటుతున్న శుభప్రద్ పటేల్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త ,మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ పిలుపు మేరకు జమ్మి మొక్కను నాటడం సంతోషంగా మాజీ రాష్ట్ర బిసి కమిషనర్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు.గుడి గుడి కో ఓ జమ్మి మొక్క కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ అనంతగిరి పద్మనాభ స్వామి,మూసి జన్మస్థలం బుగ్గరామలింగేశ్వర స్వామి,పూడూరు మండలంలోని దామగుండం ఆలయ ప్రాంగణంలో వేద పండితులతో కలిసి శుభప్రద్ పటేల్ జమ్మి చెట్టు నాటారు.ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ....మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఊరు ఉరికో జమ్మిచెట్టు ,గుడి గుడికో జమ్మిచెట్టు అనే అద్భుతమైన కార్యక్రమం చేపట్టారని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గుడిలో ,ప్రతి ఊరిలో జమ్మి మొక్క నాటడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య, కేదార్ నాద్, దామగుండం జెఏసి నాయకులు సత్యానంద స్వామి, వెంకటయ్య, సత్యం,నాగిరెడ్డి,సునంద దేవాలయాల అర్చకులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దేవీ నవరాత్రి పూజలు



**మేడ్చల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** దేవి నవరాత్రి పూజలు మేడ్చల్‌లో గురువారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా పట్టణంలోని గడిమైసమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలకించారు.

గురువారం మొదటిరోజు అమ్మ వారు బాలత్రిపుర సుందరీదేవి అవతా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారు మాలదారకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పైలెట్ ప్రాజెక్టుగా కుడుగుంట

## జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

**మర్పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** ఫ్యామిలీ డిజిటల్ కార్డు మంజూరికి మర్పల్లి మండలంలోని కుడుగుంటగ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. గురువారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులు నాయకులతో కలసి కుటుంబ సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ ఫ్యామిలి డిజిటల్ కార్డు మంజురికి ముందుగా జిల్లాలోని కుడుగుంట గ్రామాన్ని ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రతి ఇంటికి సర్వే కోసం వస్తారని కుటుంబ వివరాలు ఇచ్చి అధికారులకు సహకరించా లని ప్రజలను కోరారు. ఎలాంటి రెవెన్యూసమస్యలు లేకుండా పరిష్కరిస్తా మని తెలిపారు. రెవెన్యూ సదస్సుఏర్పాటుకు కలెక్టర్‌లో చర్చి స్తామని అన్నారు. ఉచిత విద్యుత్తుగాని సబ్సిడీ గ్యాస్‌గాని రాని వారు ఎంపిడిఒ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ వద్దకు వెల్లి తమ వివరాలు ఇవ్వాలని ఆయన కోరారు. బ్లాక్టు అధక్షులు కృష్ణారెడి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌యాదవ్ లు మాట్లాడుతూ అధికారుల సర్వేకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రతేక చోరవతో కుడుకుంట గ్రామాన్ని నుతన గ్రామపంచాతిగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధరణితో పలు భూ సమస్యలు ఉన్నాయని ప్రజలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూతిరగవలసి వస్తుందని భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు ఎర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం సర్వేను ప్రారంభించారు ఈసమావేశంలో తాసిల్దార్ మునిరోదీన్, ఎంపిడీవో రాజమల్లయ్య, పలువురు అధికారులు, నాయకులు రాములు యాదవ్, రామేశ్వర్, దివాకర్, పసియోద్దీన్, సురేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సచివాలయం నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శాంత కుమారిలతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి ఖరీఫ్ 2024-25 సీజన్ వరి ధాన్యం సేకరణ,డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ఉపాధ్యాయ నియామక ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు,సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను పరిశీలించి,ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు,పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరిధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. దొడ్డు బియ్యం,సన్న బియ్యం వేరు వేరుగా సేకరించే విధంగా ప్రణాళిక బద్ధంగా కార్యచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తాడిపత్రిలో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా గొనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియను అక్టోబరు 5లోపు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకా దేవిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ధ్రువీకరణ పత్రాల పరిశీలనను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ సజావుగా జరగాలని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్లు లింగ నాయక్,సుధీర్,తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,డిఆర్‌డిఓ శ్రీనివాస్,డిసిఎస్ఓ మోహన్ బాబు, డిఎంసిఎస్ విజయలక్ష్మి,వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పూడూర్‌లో అక్రమ కట్టడాలు నిలిపివేయాలి

**మేడ్చల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** పూడూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 626లో చేపడుతున్న అక్రమ కట్టడాలను నిలిపివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ఆ గ్రామానికి చెందిన మండల నాగమని వినతి పత్రం అందజేశారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 626లో ఉన్న 1.35 ఎకరాల భూమిపై కోర్టులో కేసు నడుస్తున్నదని ఆమె వినతిలో పేర్కొన్నారు. అయినప్పటికినీ ఈ స్థలంలో సమృద్ధి ఫుడ్ గ్రోసరీస్ ప్రతినిధి అలమలకల విష్ణుమూర్తి, వెలిచాల రాజశ్రీలు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వినతిలో వెల్లడించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# జిల్లాలో పోలీస్ అధికారుల బదిలీలు

**వికారాబాద్ జిల్లాప్రతినిధి ప్రభాతవార్త :** మల్టీ జోన్-2,ఐజిపి సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీస్ అధికారులు బదిలీలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు.తాండూరు టౌన్ ఇన్స్‌పెక్టర్ సంతోష్,కరణ్ కోట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌లు ఐజి ఆఫీస్‌కు అటాచ్ మరియు పెద్దేముల్ ఎస్ఐ గిరెన్న,యాలాల ఎస్ శంకర్‌లు ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఐజిపి సత్యనారాయణ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

# కొండారెడ్డిపల్లిలో ఎస్‌పిడిసిఎల్ సిఎండి

## సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా కొండారెడ్డిపల్లి ఎంపిక

## త్వరలోనే గ్రామానికి సోలార్ వెలుగులు



కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటిస్తున్న సీఎండీ,కలెక్టర్

**కొడంగల్,అక్టోబర్ 3ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమం త్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని తెలంగాణా రాష్ట్ర ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముశ్రఫ్ ఫరూఖీ,వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,టీజీ రెడ్‌కో చైర్మేన్ అనిలా,కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి,ఆర్ఆర్ జోన్ సీఈ అనంద్‌లు గురువారం సందర్శించారు.సోలార్ విద్యుత్‌ను అందించడానికి పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని ఎంపిక చేసిందని అధికారులు తెలిపారు. త్వరలోనే గ్రామానికి సోలార్ విద్యుత్ వస్తుందని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాన్స్‌కో సిబ్బంది నిర్వహించిన సర్వేలో ఏవైనా సమస్యలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఫిరా ‌్యదు చేసి సరి చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సోలార్ వ్యవస్థకు ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పలువురు సీఎండీ ముశ్రఫ్ ఫరూఖీ, కలెక్టర్ ప్రతీక్ జైన్‌లను సన్మానించారు.కాగా 2014లో కొడంగల్ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి రెండోసారి విజయం సాధించిన అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నారు.ఆయన హయంలో గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేశారు.రోడ్డు లేని గ్రామానికి అప్పట్లో రహదారి మంజూరీ చేయించారు. కొడంగల్‌లోని తన నివాసం నుంచే బీటీ రోడ్డు వేయించారు.గ్రామానికి అసరమైన ట్రాన్స్‌ఫార్మర్‌లు మంజూరీ చేయించారు.మురుగు కాల్వల నిర్మాణం ,సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరీ చేయించారు.గ్రామంలో పాఠశాలకు అదనపు గదులు మంజూరీ చేయించారు.ప్రస్తుతం రాష్ట్రంలోనే తొలిసారిగా తాను దత్తత తీసుకున్న కొండారెడ్డిపల్లి గ్రామానికి కరెంటు కొరత లేకుండా చేయిస్తున్నారు. సోలార్ పవర్‌ను అందించను న్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల బృంధం సర్వే నివేదికను ప్రభుత్వానికి అందించారు.గ్రామంలో 153 ఇండ్లకుగాను కొక్కో ఇంటికి 3 కిలోవాట్లు చొప్పున 459 కిలోవాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయను న్నారు. త్వరలోనే వ్యవసాయ బోర్లకు సోలార్ వ్యవస్థను బిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్ఈ సంజీవరెడ్డి,తాండూర్ డీఈ భానుప్రసాద్, కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్,తాండూర్ ఏడీఈ ఆదినారాయణ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు పంపిణీ చేసిన ప్రేమ్‌కుమార్ గౌడ్

**కేశంపేట,అక్టోంబర్ 3, ప్రభాతవార్త :** ఆడపడుచులు ప్రతి ఒక్కరూ దసరా పండగకు కొత్తబట్టలు కట్టుకోవాలనే సాంప్రదాయం మన హిందూ సాంప్రదాయమని గ్రామంలో ఉన్నటువంటి 700 వందల మంది ఆడపడుచులకు దసరా కానుకగా ఉచితంగా చీరలను పంపిణీ చేసినట్లు టిఆర్ఎస్ యువనాయకుడు ప్రేమ్ కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ చేతులమీదుగా గ్రామంలోని ఆడపడుచులకు ఉచితంగా చీరలు పం పిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పల్లె నర్సింగ్‌రావు జగదీశ్వర్ శ్రీశైలం గౌడ్ భూపాల్‌రెడ్డి తోట ఆంజనేయులు



జమా న్ఖాన్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి యాద గిరిరావు జగన్మోహన్‌రెడ్డి కారణం ఉదయ్ కుమార్ గౌడ్ దశరథం మరియు గ్రామంలోని హిళలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 12 నుంచి మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర



సమావేశంలో మాట్లాతున్న ఎంఎ డానియల్, పాల్గొన్న అధికారులు

**ధారూర్,అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ధారూర్ మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మెథడిస్ట్ చర్చ్ హైదరాబాద్ రీజినల్ బిషప్ ఎంఎ డానియల్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ దోర్నాల గ్రామాల మధ్యన ఉన్న మెథడిస్ట్ చర్చిలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్యం పట్ల పలు అంశాలమీద చర్చించారు. అధికారులకు క్రిస్టియన్ కమిటీ పారిశుధ్య ఖర్చులపట్ల అంచనా వేసి నివేదికను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నర్సింలు ఎంపిఓ శశిఉల్లాఖాన్ పంచాయతీ కార్యదర్శులు బిషప్‌లు తదితర కమిటీ సభ్యులు ఉన్నారు.

# డిజె శబ్దాలతో న్యూసెన్స్

## ముగ్గురిపై కేసు నమోదు : మద్యం, సామాగ్రి స్వాధీనం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** డిజే శబ్దాలు, నృత్యాలతో న్యూసెన్స్ చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్ కొత్తగూడెంలో ఫాంహౌస్‌లో డిజే శబ్దాలతో న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం రావడంతో ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి, సిబ్బందితో వెళ్లి లివెన్ ఫాంహౌస్‌లో తనిఖీ చేశారు. అశోక్ అనే వ్యక్తి పుట్టినరోజు సందర్భంగా బుధవారం అర్ధరాత్రి వరకు అతని మిత్రులతో కలిసి మద్యం పార్టీ చేసుకుంటూ డ్యాన్స్ చేస్తున్నారు. ఏసీపీ నుంచి అనుమతి తీసుకోగా డిజే శబ్దాలతో స్థానికంగా న్యూసెన్స్ చేయడంతో ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి విచారణ జరిపి వివరాలు సేకరించారు. నిజాంపేట్ ప్రగతినగర్‌కు చెందిన ప్రైవేట్ టీచర్ నలమస అఖిల్‌కుమార్‌గౌడ్ (25) లివెన్ ఫాంహౌస్‌ను బుక్ చేసుకోగా అశోక్ తన పుట్టినరోజు వేడుకలను మిత్రులతో కలిసి జరుపుకున్నారు. డిజే శబ్దాల మధ్య మద్యం తాగుతూ డ్యాన్స్ చేస్తుండటంతో న్యూసెన్ కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఫాంహౌస్‌లో డిజే నిర్వహిస్తున్న అనంతారంకు చెందిన పల్లెపాటి చరణ్ (23) ను అదుపులోకి తీసుకొని డిజే సిస్టిమ్, సామాగ్రిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఫాంహౌస్‌లో 20 ఖాళీ బీరు సీసాలు, ఖాళీ స్మిర్నఫ్ వొడ్క సీసాలు, రాయల్‌స్టాగ్ సగం సీసా, స్మిర్నఫ వొడ్క బాటిల్, జెబిఎల్ బేస్ బాక్సులు 2, జేబీఎల్ చిన్న బాక్సులు 4, అప్లిఫైయర్ 2, కాన్సల్ బాక్స్, స్టెపిలైజర్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈమేరకు ఫాంహౌస్ బుక్ చేసిన అఖిల్‌కుమార్‌గౌడ్, పార్టీ నిర్వహించిన అశోక్, డిజే నిర్వహకుడు చరణ్‌లను కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు ఘన సన్మానం



పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎంపి.అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త:** ఆదర్శనగర్‌లోని న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎం.అరవింద్‌కుమార్ యాదవ్, మైనార్టీ గురుకులాల చైర్మన్ ఫహీమ్ ఖురేషీ, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, పిసిసి సీనియర్ నేతలు గాలి అనిల్, భూపతిరెడ్డి, మహేష్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి జంటనగరాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## ప్రారంభమైన శరన్నవరాత్రులు

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** పండుగలు సనాతన ధర్మానికి ప్రతీకలు అని నగర తెలుగుదేశం ప్రార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలో నేతాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంటపం వద్ద అమ్మవారు బాలాత్రిపురసుందరీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్మబంధు, కల్యానందపీఠం పీఠాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయినాథశర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కందూరి కృష్ణ, వందన రాజగోపాల్, వికాస్‌చంద్‌జైన్, వలభ్ జైన్, సజ్జన్‌జైన్, పి.హరీష్ గుప్త, ఉదయ్‌కుమార్ గుప్త, అనీల్‌కుమార్, శరత్‌గుప్త, డి.చంద్ర మోహన్‌గౌడ్, పి.శివకృష్ణ గౌడ్, టి.నగేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంటపాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా శుక్రవారం అమ్మవారు గాయత్రిదేవి అలంకారంతో దర్శనమిస్తారు.

## 'వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం



బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంతో అమ్మవారు

**చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** భక్తులు తిలకిస్తుండగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య గురువారం శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలు వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఆలయం ఈవో మాచర్ల దేవనాథం, ప్రధాన అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ నేతృత్వంలో జరిగే ఈ ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారు అలంకారంతో దర్శనమిచ్చారు. కాగా శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకారంతో దర్శనమిస్తారు. కాగా ఉదయం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

## పారిశుద్ధ్య వ్యవస్థను మరింత ఆధునీకరించేందుకు చర్యలు

### -కార్పొరేటర్ పావనీ వినయకుమార్



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లో అపరిశుభ్ర వాతావరణం లేకుండా పారిశుద్ధ్య వ్యవస్థను మరింత ఆధునీకరించే కార్యక్రమాన్ని వేగవంతం చేయబోతున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. గురువారం డివిజన్‌లో జరుగుతున్న సానిటైజేషన్, పారిశుద్ధ్య పనులపై కార్పొరేటర్ ఎ.పావనీ వినయ కుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగం జవాన్‌లు, ఎస్ఎఫ్ఏలు, రాంకీ సిబ్బందితో కలిసి పలు చెత్తకుండీల పాయింట్‌లను, రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదరం ఉన్న ప్రాంతాలను పర్యటించి చెత్తతొలగించడానికి జరుగుతున్న జాప్యంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్‌లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూడాలని సూచించారు. రాంకీ సిబ్బంది వాహనాలను ఎప్పటికప్పుడు చెత్తను తొలగించడానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్పొరేటర్ వెంట జిహెచ్ఎంసి జవాన్ విజయ్, ఎస్ఎఫ్ఏలు రాజ్‌కుమార్, సోమేశ్, శివ, ఆనంద్, రాంకీ ఇంచార్జ్ భానుప్రకాశ్, డివిజన్ సూపర్‌వైజర్ మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..



బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు, వారి తల్లులు

**జీడిమెట్ల, అక్టోబర్ 3, ప్రభాతవార్త** టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. టివిఆరన మోడల్ హై స్కూల్ అపురూపకాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్ నగర్‌లలో టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలు శోభాయమానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థినుల తల్లులు పాల్గొన్నారు. చిన్నరులు రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి బతుకమ్మ పండుగకి శోభను చేకూర్చి, కోలాటం వంటి ఆటపాటలతో అలరించారు.



పేట్ బషీరాబాద్‌లోని సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్ పార్క్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

## దుర్గామాత పూజలో తరిస్తున్న యువతరం

**నార్సింగి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** గండిపేట మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిల్లోని యువతరం "దుర్గామాత" పూజల్లో తరిస్తున్నారు. యువకులు పెద్ద ఎత్తున దుర్గామాత మాలలు ధరించి చెప్పులు వేసుకోకుండా నడుస్తూ, కటిక నేలపై పవళిస్తూ, నిరంతరం అమ్మవారి నామజపాన్ని స్మరిస్తూ, రెండుపూటల చన్నీటి స్నానాలు చేస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. దుర్గామాత నవరాత్రుల పాటు ఒంటిపూట భోజనం చేస్తూ తమలోని దుర్గుణాలను అణిచివేస్తూ, దేశం,ధర్మం,సమాజోద్ధరణకు ఉపయోగపడే సద్గుణాలను పెంపొందించాలని నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దేవీనవరాత్రులు ముగిసేంత వరకు తమ తమ ఉద్యోగాలు నిర్వహిస్తూనే వ్రతాలను చేస్తున్నారు. ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ విద్యార్థులతో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ సంవత్సరం దేవీనవరాత్రి వేడుకలలో భాగస్వాములు అవుతుండటం శుభపరిణామం. రాత్రి 9.గంటల నుంచి 12.గంటల వరకు అమ్మవారి మండపాల వద్ద చిన్నా,పెద్ద,ఆడ,మగ తేడా లేకుండా అందరూ అమ్మవారిని స్తుతిస్తూ భక్తిగీతాలాపన చేస్తున్నారు. దుర్గా నవరాత్రి వేడుకల ఆరంభంతో గండిపేట మండలమంతా ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తుంది. పెద్దలు సైతం తమ బిడ్డలకు సనాతన ధర్మం గొప్పతనంను వివరిస్తూ మాలలు, వ్రతాలు వేయిస్తు, ప్రోత్సహిస్తున్నారు.



ఖానాపూర్‌లో దుర్గామాత తొలిరోజు పూజలో పాల్గొన్న భక్తుల దృశ్యం

## మొదటిరోజు పూజలందుకున్న అమ్మవారు



వెంగళరావు నగర్ జీటియస్ కాలనీ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవాలయంలో దసరా ఉత్సవాలలో చండీ హోమంలో పాల్గొన్న ఆలయ కార్యానిర్వాహణ అధికారి గుమ్మడిదల సుధాకర్

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** శ్రీ భవాని దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. వాడవాడలా ఆలయాల అమ్మవారి మండపాలలో దుర్గామాతకు భక్తులు పూజలు నిర్వహించారు. వెంగళరావునగర్ కాలనీలోని జిటియస్ శ్రీ వీరాజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో దేవదాయ ధర్మధాయ శాఖ ఆధ్వర్యంలో మొదటి రోజు అమ్మవారు శ్రీ భవాని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా ఉదయం 8గంటల 30నిమిషాల నుంచి భక్తులచేత శ్రీ చక్రసహిత నవావరణ పూజ,చండీహోమం, నిర్వహించారు. అదేవిధంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి గుమ్మడిదల సుధాకర్ పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా గురువారం బోరబండలోని స్వరాజ్ నగర్ హరిహర క్షేత్ర దేవస్థానంలో అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రతి రోజు ఒక్కొక్క అలంకరణలతో ఈనెల 12తేది వరకు అమ్మవారు దర్శనం ఇస్తారని 11వ తేదిన ఉదయం 10గంటలకు చండీహోమం, పూర్ణాహుతి ఉంటుందని ఆలయ నిర్వాహకులు కలవల సత్యనారాయణ తెలిపారు.

## నేడు హైకోర్టు ఆవరణలో మల్టీ స్పెషాలిటీ హెల్త్ ,బ్లడ్ క్యాంప్

**చార్మినార్,అక్టోబరు 3 ప్రభాతవార్త :** రాష్ట్ర హైకోర్టు ఆవరణలోని న్యూ ఫైలింగ్ సెక్షన్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ నెల 4వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నల్సా (న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ హైదరాబాద్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి,నిర్మాణ్ ఆర్గనైజేషన్ (ఎన్‌జిఒ)సహకారంతో మల్టీ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్,బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహించనున్నామని తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ హైదరాబాద్ మెంబర్ సెక్రటరీ సిహెచ్ పంచాక్షరీ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే మల్టీ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్‌ను ప్రారంభంచనున్నారని ఆయన తెలియజేశారు. గౌరవ అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు.ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ బార్‌కౌన్సిల్ చైర్మన్ ఎ.నర్సింహ్మారెడ్డి,తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.రవీందర్ రెడ్డి,ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాకేష్ కుమార్ సహాయ్,నిర్మాణ్ సంస్థ సిఇఒ మయూర్ పట్నాలాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని ఆయన వెల్లడించారు.

## బాల త్రిపురసుందరీ దేవిగా అమ్మవారు

### -బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు



**అత్తాపూర్ అక్టోబరు3,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గురువారం బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ హాల్ భవనంలో ఏర్పాటు చేసిన అమ్మవారు మొదటిరోజు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా వేద పండితల ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాలను ధరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ....తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ,బస్తీవాసులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## బుద్వేల్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**అత్తాపూర్ అక్టోబరు3,ప్రభాతవార్త :** ఎంగిలి పూల సంబురం ఊరూ వాడా బతుకమ్మ పండుగ ప్రారంభమైంది.నిండు అమావాస్య నాడు నెలవంక నేలకు దిగి ఆడబిడ్డల నెత్తిన పొడిచినట్టు వెలుగు పూల సంబురం వెల్లివిరిసింది.రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మలతో తొమ్మిది రోజుల పూల జాతరకు ఆడబిడ్డలు ఘనంగా స్వాగతం పలికారు.భక్తిశ్రద్ధలతో ఆడిపాడిన ఆడబిడ్డలు,తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్క చోటకు చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ హోరెత్తించారు.ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ ఏమేమి కాయొప్పనే గౌరమనమ అంటూ బతుకమ్నఉ ఆరాధించారు.ఆడిపాడిన అనంతరం కొలనులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల భాషకు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అంగ్లంలో కూడా అనర్గళంగా మాట్లాడడమే తమ లక్ష్యమని విల్ టూ కెన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్, స్పోకెన్ ఇంగ్లీష్ కమ్యునికేషన్ స్కిల్ డెవలప్పర్ అర్రా రామేశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ సహకారంతో హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

## పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : రాజేష్ కుమార్

**చార్మినార్,అక్టోబరు 3 ప్రభాతవార్త :** బహదూర్‌పుర మండలం తహసీల్దార్ చంద్రశేఖర్‌ను గురువారం బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్) ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు.మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా నియోజకవర్గంలోని మూసీ పరివాహక ప్రాంతాలలోని ఇండ్లు ఆర్‌బిఎక్స్ మార్క్ వేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా బహదూర్‌పుర మండలం తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బహదూర్‌పుర నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో 354 ఇళ్లు మార్క్ చేయటం జరిగిందని వారందరికి పాతబస్తీ జంగమ్మెట్‌లోని 180 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను,మిగతా వారికి కొల్లూరు లేదా జియాగూడలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు 25 వేల రూపాయల నగదు కూడ అందజేయనున్నామని ఆయన తెలియజేశారు..బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్) మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని,మూసీ పరివాక ప్రాంతం ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తరలి వెళ్లాలని ఆయన కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నదని ఎవరికి అన్యాయం జరగదని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఇక్బాల్, అబేద్ అలీ, బారి, జాకీర్ హుస్సేన్,సిద్దేశ్వర్‌లు పాల్గొన్నారు.



బహదూర్‌పుర మండలం తహసీల్దార్ చంద్రశేఖర్‌ను కలిసిన నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

## శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాల్లో బాలాత్రిపురసుందరిగా అమ్మవారు

**నాంపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :** తొమ్మిదిరోజులపాటు నేత్రపర్వంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మొదటిరోజు గురువారం పార్వతీ అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలో గాంధీనగర్ ఎన్‌బిహెచ్ కాలనీ వద్దనున్న మహాన్విత శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 12 శనివారం వరకు పార్వతీ అమ్మవారికి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు, ప్రతీరోజూ ఉదయం 5గంటల నుండి అమ్మవారి అభిషేకము; ఉదయం 9గంటలకు అమ్మవారి అలంకార దర్శనము; ఉదయం 10లకు అమ్మవారి హవనము, లఘు పూర్ణాహుతి, మహానివేదన; మధ్యాహ్నం 12గంటలకు మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ; రాత్రి 6.30గంటల నుండి శ్రీ లలితా సహస్రనామార్చన, నివేదన, మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు.

అమ్మవారి దివ్యాలంకరణలో భాగంగా 3వ గురువారం శ్రీబాలాత్రిపుర సుందరీదేవి; 4 శుక్రవారం శ్రీవైష్ణోదేవి; 5 శనివారం శ్రీగాయత్రిదేవి; 6 ఆదివారం శ్రీఅన్నపూర్ణాదేవి అలంకరణతోపాటు ఉదయం 9లకు లక్షపుష్పార్చన, మధ్యాహ్నం 12.30లకు అన్నదానం); 7 సోమవారం శ్రీలలితాదేవి; 8 మంగళవారం శ్రీమహాలక్ష్మిదేవి; 9 బుధవారం శ్రీసరస్వతీదేవి; 10 గురువారం శ్రీదుర్గాదేవి అలంకారంతోపాటు (ఉదయం 9 గంటలకు చండీహోమం); 11 శుక్రవారం శ్రీమహిషాసురమర్ధినిదేవి; 12 శనివారం శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంతోపాటు విజయదశమి పర్వదినం సందర్భంగా ఉదయం 9గంటలకు మహాపూర్ణాహుతి, రాత్రి 6గంటలకు శమీపూజ) పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు నిర్వహిస్తారని ఆలయ కమిటీ పేర్కొంది.

## ఉప్పల్ మెట్రో స్టేషన్ హత్య కేసు చేధించిన పోలీసులు

**ఉప్పల్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద కొద్ది రోజుల క్రితం అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన వ్యక్తి కేసును పోలీసులు చేధించారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి, క్రైం సిఐ వై.రామలింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ఇద్దరు యాచకుల మధ్య ఏర్పడిన గొడవ హత్యకు దారి తీసిందని ఎసిపి చక్రపాణి తెలిపారు.గత నెల 23వ తేదిన ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద సంగారెడ్డి జిల్లా నల్లంపల్లికి చెందిన బ్యాగరి లాలయ్య (40) అనే వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. అయితే అదే ప్రాంతంలో ఉంటున్న తిరుమలగిరి మండలం, కుమ్మరిగడ్డకు చెందిన బెల్లి రమేష్(37) అనే వ్యక్తితో గొడవ పడినట్లు తెలిపారు. గతంలో తాగిన మైకంలో వీరి మధ్య తగాదాలు ఉన్నాయని, గత శత్రుత్వం కారణంగా కర్రతో శరీరంపై తీవ్రగా గాయపర్చడంతో అతను తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మద్యానికి బానిసగా మారి వీరు పలుమార్లు గొడవ పడ్డారని తెలిపారు. మొదట అనుమానాస్పద కేసుగా నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగి గొడవే హత్యకు కారణమని తేల్చారు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**మరో కేసులో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ :**

ఉప్పల్‌లో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ఒడిస్సాలోని బలాదియా గ్రామానికి చెందిన లోక్‌నాద్ ప్రధాన్ (19) నాచారంలోని ఒక కంపెనీలో పనిచేస్తూ ఉప్పల్ చిలుకానగర్ బొడ్రాయి వద్ద నివాసం ఉంటున్నాడు. అయితే గత కొద్ది రోజులుగా సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి పొడి తెచ్చి ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో చిలుకానగర్ వద్ద గంజాయి విక్రయిస్తుండగా అతనిని పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రెండు కిలలో పొడి గంజాయి, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ చిరంజీవి, టి.మధు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**కూరగాయలు విక్రయిస్తూ బైక్ దొంగతనాలు :**

కూరగాయలు విక్రయించినట్లు నటిస్తూ రోడ్లపై తిరుగుతూ బైక్ దొంగతనాలకు పాల్పడుతన్న ఒక యువకుడిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్‌పేట ప్రేమ్‌నగర్‌కు చెందిన ముదావత్ శంకర్ (24) కూరగాయల విక్రయాలు చేస్తుంటాడని తెలిపారు. అయితే గత కొంత కాలంగా పార్కింగ్ చేసిన వాహనాలు చోరీ చేస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో తాగడుకు బానిసగా మారి పలు ప్రాంతాల్లో వాహనాలు చోరి చేసినట్లు తెలిపారు. రామంతాపూర్ భరత్‌నగర్‌లో మహేష్‌కుమార్‌గౌడ్ అనే వ్యక్తి వాహనం చోరీ చేసి పరారైనట్లు తెలిపారు. గతంలో చైతన్యపురి పిఎస్‌లో 8 కేసులలో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. అతని వద్ద నుంచి రెండు వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**చోరీకి గురైన సెల్‌ఫోన్లు అప్పగింత :**

ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీకి గురైన 16 సెల్‌ఫోన్లను పోలీసులు బుధవారం బాధితులకు అప్పగించారు. ఉప్పల్ పిఎస్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చోరీకి గురైన సెల్‌ఫోన్లతోపాటు, పడిపోయిన ఫోన్లు స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించినట్లు ఎసిపి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి, ఎస్ఐ రామలింగారెడ్డి తెలిపారు. మొత్తం 16 ఫోన్లు అప్పగించామని, ఫోన్ పోయిన వెంటనే సిఇఐఆర్ ఫోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వీటి విలువ సుమారు రూ.3లక్షల 20 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు.



ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎసిసి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి, డిఐ రామలింగారెడ్డి తదితరులు

## ఉపరపల్లిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**అత్తాపూర్ అక్టోబరు3,ప్రభాతవార్త :** అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని ఆ అమ్మవారిని మనస్ఫూర్తిగా పలువురు నాయకులు కోరుకున్నారు.గురువారం శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఉప్పరపల్లిలోని రెడ్డి బస్తి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసిన అమ్మవారిని పలువురు నాయకులు దర్శించుకొని ఉప్పరపల్లి గ్రామస్తులు ,కాలనీవాసులు యువకులతో కలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అమ్మవారి విగ్రహాన్ని తెచ్చి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని అమ్మవారి అనుగ్రహం ఉంటే అంత శుభలే జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి,సామ ఇంద్రపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,సత్తిరెడ్డి జీవరెడ్డి,నరసింహ రెడ్డి,మల్లారెడ్డి,రామ్ రెడ్డి, జైపాల్ రెడ్డి,సుమన్ రెడ్డి,సుధాకర్ రెడినడ,ప్రభాకర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,నరసింహ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,ప్రశాంత్ సుధాకర్ గోపి మధు, ఉదయ్ కాంత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,అజయ్ కాంత్ రెడ్డి,మణికాంత్ ,పాల్గొన్నారు.

## అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు



**అతాపూర్ అక్టోబరు3,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రాజేంద్రనగర్ సర్కిల్‌లోని గణేష్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో బాలత్రిపుఱ సుందరీ దేవిగా దర్శనమించిన అమ్మవారికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ దసరా నవరాత్రుల శుభా కాంక్షలు తెలియజేశారు.

## తప్పిపోయిన బాలుడిని సురక్షితంగా అప్పగింత

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** తప్పిపోయిన బాలుడిని కొద్ది వ్యవధిలోని పోలీసులు కనుగొని క్షేమంగా తండ్రికి అప్పగించారు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. నందనవనంలో నివాసం ఉండే జాటోతు గోపాల్ అనే వ్యక్తి కుమారుడు జాటోతు బిట్టు (4) గురువారం సాయంత్రం తప్పిపోయాడు. దీంతో సమాచారం అందిన వెంటనే స్పందించిన మీర్‌పేట్ మోబైల్ సిబ్బంది గణేష్, శేఖర్, కళ్యాణిలు బాలుడి వివరాలు తెలుసుకొని గాలింపు చేపట్టారు. ఈ నేపథ్యంలో మహేంద్ర ఎలైట్ బాంక్వెట్ హాల్ వద్ద బాలుడు ఉన్నట్లు గుర్తించి సదరు బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఎనిమిది మంది అరెస్ట్

**ఉప్పల్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక రేట్లకు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఉప్పల్ పారిశ్రామికవాడలోని జెర్సీ డైరీ ముందు గురువారం సాయంత్రం రేషన్ బియ్యం ఆటోల నుంచి లారీలోకి ఎక్కిస్తుండగా పోలీసులకు అనుమానం వచ్చి తనిఖీలు చేపట్టారు. దీంతో ప్రభుత్వ బియ్యాన్ని ఉప్పల్, రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి బీహార్, గుజరాత్ రాష్ట్రాలకు చేరవేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నగరంలోని గోల్కొండ ప్రాంతంలో నివసించే మహ్మద్ ఖలీమ్(30), అంబర్‌పేట పటేల్ నగర్‌కు చెందిన మహ్మద్ బషీర్(30), మహ్మద్ అఫ్జల్(25), మహ్మద్ జక్రియా (30), గుజరాత్‌కు చెందిన కోడియాకర్ భరత్(28), కొడియాకర్ యోగేష్(18), బబ్లూ ముకియా(40), భద్రి ముకియా(40), బీహార్‌కు చెందిన రంజీత్ ముకియాలు కలిసి బియ్యం అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిపారు. అంబర్‌పేటకు చెందిన రహెమాన్ అనే వ్యక్తి ద్వారా ఈ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిలో 8 మందిని అరెస్ట్ చేశామని, మిగతా వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. కిలో రూ.8 కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలలో రూ.15కు వీరు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుంచి వంద కిలోల పిడిఎస్ బియ్యంతోపాటు, ఏడు సెల్‌ఫోన్లు, ఆటోలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాతబస్తీలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

### -333 మద్యం బాటిళ్లు స్వాధీనం

**చార్మినార్,అక్టోబరు 3 ప్రభాతవార్త :** పాతబస్తీ పార్థివాడలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండ మద్యం విక్రయిస్తున్న ఓవ్యక్తిని కామాటిపుర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ కథనం ప్రకారం...పార్థివాడకు చెందిన యోగేష్ (42)గత కొంత కాలంగా ఎటువంటి అనుమతులు లేకుండ అక్రమంగా మద్యం అమ్ముతున్నాడు.యోగేష్ వద్ద రితీక్ శక్తి (26) పని చేస్తున్నాడు. సమాచారం అందుకున్న కామాటిపుర సిఐ కమల్ కుమార్,ఎస్ఐలు సురేందర్,శంకర్‌లు కలిసి బుధవారం పార్థివాడలో మద్యం అమ్ముతున్న ఇంటిపై దాడి చేశారు.బీరు బాటిళ్లు 185, బీరు టిన్స్ 56,విస్కీ బాటిళ్లు 87,బ్రీజర్ బాటిళ్లు ఐదును స్వాధీనం చేసుకున్నారు.రితీక్ శక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పరారీలో ఉన్న యోగేష్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఈ కేసును కామాటిపుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

